అహోబిలం నరసింహ్మస్వామికి
పట్టు వస్త్రాలు సమర్పణ



పట్టు వస్త్రాలు తీసుకెళ్తున్న దేవాదాయశాఖ కమిషనర్ అనిల్‌కుమార్

అలంపూర్, ఫిబ్రవరి 28: ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రంలోని అహోబిలం నరసింహ్మ స్వామికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తర పున రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ బుధవారం పట్టువస్త్రాలు సమర్పించారు. ఆయన వెంట అలంపు రం జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాల పాలక మండలి చైర్మన్ చిన్న కృష్ణయ్య నాయుడు, ఆలయ ఈవో పు రేందర్‌కుమార్, అర్చకుడు ఆనంద్‌శర్మ ఉన్నారు. వారికి అర్చకులు ఆలయ మ ర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూ జలు చేయించి శేష వస్త్రాలతో సత్క రించారు. అనంత రం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ జోగుళాంబ బాలబ్ర హ్మేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

దండోరా నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ

బాధితుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

వడ్డేపల్లి, ఫిబ్రవరి 28: అనారోగ్యంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న మండ లంలోని జూలేకల్‌కు చెందిన దండోరా జాతీయ కార్యదర్శి భీమన్నను బుధవా రం ఎమ్మెల్యే విజయుడు పరామర్శించా రు. ఈ సందర్భంగా ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

'ఆల'కే ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గుంతమౌనిక

కొత్తకోట, ఫిబ్రవరి 28 : ప్రజల ఆద రాభిమానాలు ఉన్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి ఎమ్మెల్సీ టికెట్‌ను ఇ వ్వాలని ఎంపీపీ గుంతమౌనిక కోరారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మా ట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఆల వెంకటే శ్వర్‌రెడ్డికి మంచి పేరుందన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, ఎంపీటీసీ లు మొత్తం 1,445మంది మొత్తం ఉండ గా 1,039 మంది బీఆర్ఎస్ పార్టీకి చెంది న ఉన్నారని, 241మంది కాంగ్రెస్ పార్టీ, 119 మంది బీజేపీ, 46మంది ఇతరులు ఉన్నారని ఆమె గుర్తు చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పైపే మద్దతు ఉందని, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆలకు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ వడ్డె శ్రీనివా సులు, మాజీ వైస్ ఎంపీపీ గుంతమల్లేశ్, ఎంపీటీసీలు లక్ష్మణ్‌నాయక్, రాజశేఖర్, లక్ష్మీ గోవింద్‌నాయుడు పాల్గొన్నారు.

పెద్దమందడి ఎంపీపీగా రఘుప్రసాద్

పెద్దమందడి, ఫిబ్రవరి 28 : మండల కేంద్రంలోని మహిళా సమైఖ్య భవనంలో బుధవారం ఆర్డీవో పద్మావతి, జెడ్పీ సీఈవో ఆధ్వర్యంలో ఎంపీటీసీలు ఎంపీ పీగా రఘుప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అనంతరం ఆర్డీవో, జెడ్పీ సీ ఈవో రఘుప్రసాద్‌కు నియామక పత్రం అందజేశారు. అనంతరం ఎంపీపీగా ఎన్నికైన రఘుప్రసాద్ ఎమ్మెల్యే మేఘారె డ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కార్య క్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్‌రెడ్డి, ఎంపీవో శ్రీరామ్‌రెడ్డి, ఎం పీడీవో సద్గుణ వివిధ గ్రామాల ఎంపీటీ సీలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్ అందజేసిన విద్యార్థులు

ఉపాధ్యాయులకు ప్రింటర్ అందజేస్తున్న విద్యార్థులు

అయిజ రూరల్ ,ఫిబ్రవరి 28 :మండ లంలోని తూంకుంట ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు తాము పోగు చేసుకున్న డబ్బులతో బుధవారం పాఠశాలకు ప్రింటర్ అందజేశారు. అం తకు ముందు విద్యార్థులు స్వయం పరి పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొ న్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలుబోధించారు. అనం తరం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల నోడల్ అధికారి దయాల్ రాముడు హాజరై పాఠశాలకు ప్రింటర్ అందజేసిన విద్యార్థులను ఉపా ధ్యాయులతో కలిసి అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జగపతిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థు లు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447-All

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాహించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

- మొదటి రోజు గద్వాల జిల్లాలో 204, వనపర్తిలో 313 మంది విద్యార్థులు గైర్హాజరు
- మానవపాడులో ఆలస్యంగా వచ్చిన ముగ్గురు విద్యార్థులు
- అనుమతించని అధికారులు
- కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, అదనపు కలెక్టర్, ఇంటర్ నోడల్ అధికారి

గద్వాలటౌన్, ఫిబ్రవరి 28 : ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షల నిర్వహణ కోసం జిల్లా మొత్తం మీద 14 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులు బుధవారం పరీక్షలు రాశారు. జిల్లా వ్యాప్తంగా 4,195మంది విద్యార్థులకు గానూ 3,991మంది పరీక్షలకు హాజరయ్యారు. 204మంది విద్యా ర్థులు గైర్హాజరయ్యారు. అధికారుల సూచనలు మేరకు నిర్ణీత సమయానికి కంటే ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు.

ఆలస్యమైతే అనుమతి లేదు..

ఇంటర్ ఫస్టియర్ పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా ఇంటర్ నోడల్ అధికారి హృదయరాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లా డుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా సమయానికి కంటే ముందే విద్యార్థులు కేంద్రాలకు చేరుకోవాలని సూచిం చారు. అలాగే తల్లిదండ్రులు కూడా బాధ్యతగా తీసుకొని వారి పిల్లలను కేంద్రానికి సకాలంలో చేరుకునేలా సహకరిం చాలని కోరారు.

వనపర్తి జిల్లాలో..

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 28 : జిల్లావ్యాప్తంగా ఇంటర్ ఫస్టి యర్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. మొత్తం జిల్లావ్యాప్తంగా 25 కేంద్రాల్లో 6,940 మంది విద్యార్థులకు గానూ 6,627 మంది హాజరు కాగా 313 మంది గైర్హాజర య్యారు. జనరల్ విభాగంలో 5,761 మందికి గానూ 5,528 హాజరు కాగా 233మంది గైర్హాజరయ్యారు. ఒకేష నల్ విభాగంలో 1,179 మందికి గానూ 1,099మంది హాజరు కాగా 80 మంది గైర్హాజరయ్యారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ బాలుర జూనియర్ కళాశాల పరీక్షా

మానవపాడులో ఆలస్యంగా వచ్చిన విద్యార్థులు

కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ వసతులు, సౌకర్యాలను, సేవలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇంటర్ విద్యాధికారి మద్దిలేటి ఉర్దూ మీడియం పాఠశాలను పరిశీ లించారు. ఎలాంటి మాస్ కాపియింగ్‌కు అవకాశం లేకుండా విద్యార్థులను తనిఖీ చేసి పరీక్ష హాల్‌లోకి 8గంట లకే అనుమతించారు. విద్యార్థులందరు 9గంటల లోపు సకాలంలో హాజరు కావడంతో ఎవరూ వెనుదిరిగి వెళ్లలేదు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు సమీపం లోని జిరాక్స్ కేంద్రాలను మూసివేసి ఉంచారు.

వనపర్తిలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నిమిషం నిబంధనతో
పరీక్ష రాయలేక పోయిన విద్యార్థులు

మానవపాడు, ఫిబ్రవరి 28: మండల కేంద్రంలోని జీవీ ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి ఆల స్యంగా రావడంతో ముగ్గురు విద్యార్థులు పరీక్ష రాయలేక పోయారు. ఇటిక్యాల కళాశాలకు చెందిన ఇద్దరు , మానవ పాడు కళాశాలకు చెందిన ఒక విద్యార్థి పరీక్షా కేంద్రాని 10 నిమిషాలు ఆలస్యంగా చేరుక్కున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అధికారులు విద్యార్థులను కేంద్రంలోకి అనుమతిం చలేదు. దీంతో విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు రోదిం చుకుంటూ వెనుదిరిగారు.

గద్వాలలో రూం నెంబర్లు చూసుకుంటున్న విద్యార్థినులు

వనపర్తిలో పరుగెడుతున్న విద్యార్థి

వనపర్తిలో పరీక్షా కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు

ఫిర్యాదుల వివరాలు తెలుసుకోవచ్చు :ఎస్పీ

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 28 : ప్రజావాణిలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదులపై పోలీస్ ఉన్నతాధికారులు తీసుకున్న చర్యలను తెలుసుకునేందుకు బాధితులు జిల్లా పోలీస్ కార్యాలయ రిసెప్షన్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని ఎస్పీ రితిరాజ్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఫిర్యాదుదారులు తమ సమస్య గురించి రిసెప్షన్ నెంబర్ 08546-273000 కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చన్నారు. ప్రతి రోజూ ఉదయం 10:30 నుంచి సాయంత్రం 6గంటల వరకు ప్రభుత్వ సెలవులు మినహా అందుబాటులో ఉంటారని తెలిపారు.

గద్వాల ఆర్డీవోగా రాంచందర్

గద్వాల అర్బన్,ఫిబ్రవరి 28 : పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ అధికారులకు స్థాన చలనం కల్పిస్తూ బుధవారం ఉతర్వులు జారీ చేశారు. అందులో భాగంగా గద్వాల ఆర్డీవోగా రాంచందర్‌ను నియమిస్తూ ఉతర్వులు జారీ చేశారు. ఈయన నారాయణపేటజిల్లాలో ఆర్డీవోగా విధులు నిర్వహిస్తూ గద్వాలకు బదిలీ అయ్యారు.

కూలీల సంఖ్యను పెంచాలి

గట్టు, ఫిబ్రవరి 28 : ఉపాధిహామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని డీఆర్‌డీవో నర్సింగరావు స్పష్టం చేశారు. మండలంలోని పెంచికలపాడు, ఆరగిద్దలను ఆయన ఎంపీడీవో చెన్నయ్యతో కలిసి బుధవారం సంద ర్శించారు. కార్యక్రమంలో ఎంపీవో మహేశ్, ఏపీవో ప్రసా ద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి క్లీనిక్ రిజిస్టర్ చేసుకోవాలి

వనపర్తి, ఫిబ్రవరి 28 : జిల్లాలోని ప్రతి ప్రైవేట్ క్లీనిక్ తప్పనిసరిగా జిల్లా వైద్యారోగ్యశాఖ పరిధిలో రిజిస్టర్ చేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాసులు ఆదేశిం చారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలోని నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలెక్టర్, డీఎంహెచ్‌వో ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రైవేట్ దవాఖానలు ఆయుర్వేదిక్, సిద్ధ, హోమియోపతి, యోగా, న్యాచురోపతి క్లినిక్‌లు వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో రిజిస్టర్ చేయిం చుకోవాలని సూచించారు. అలాగే ప్రసవాలు జరిగే ప్రైవేట్ దవాఖానల్లో మెడికల్ ప్రాక్టిస్ చేసే వైద్యులు కూడా డీఎం హెచ్‌వో కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. దవాఖానలో సాధారణ కాన్పులు జరిగేలా చర్యలు చేపట్టా లన్నారు. ప్రతి నెలా ప్రతి క్లీనిక్‌కు సంబంధించిన సిజేరి యన్ ఆడిట్ వివరాలను జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాల యానికి పంపించాల్సి ఉంటుందన్నారు.

డయల్ యువర్ డీఎంకు 12 ఫిర్యాదులు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 28 : ఆర్టీసీ ప్రయాణికుల నుంచి పలు సూచనలు, సలహాలు తీసుకునేందుకు డయల్ యువర్ డీఎం నిర్వహించినట్లు డీపో మేనేజర్ వేణుగోపాల్ తెలిపారు. మొత్తం 12మంది ఫోన్ చేశారని అందులో కాశీనగర్‌కు క్రమం తప్పకుండా బస్సును నడపాలని వెంకటేశ్, వనపర్తి డిపో నుంచి సంగారెడ్డి, మంత్రాలయా నికి బస్సులు నడపాలని చంద్రశేఖర్, కొత్తపేట మీదుగా బుసిరెడ్డిపల్లికి బస్సులు నడపాలని ఫోన్ చేశారని చెప్పారు. వనపర్తికి చెందిన గోపాలకృష్ణ కర్నూల్ నుంచి వనపర్తికి రాత్రి 9గంటలకు, హైదరాబాద్ నుంచి వనపర్తికి రాత్రి 11గంటలకు బస్సులను పునరుద్ధరించాలని కోరారని చెప్పారు. కోడేరు, కొండ్రావుపల్లి మీదుగా బస్సులు నడపా లని బక్కన్న ఫోన్ చేసి సూచన చేశారని, ఫిర్యాదు వచ్చిన రూట్‌లతో పరిశీలించి తగిన ఏర్పాట్లు చేస్తామని డీఎం తెలి పారు. కార్యక్రమంలో సహాయ మేనేజర్ దేవందర్‌గౌడ్, ఏడీపీ రవీందర్ ఉన్నారు.

హైదరాబాద్‌కు తరలిన రైతులు

వడ్డేపల్లి, ఫిబ్రవరి 28: కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేఖ విధానాలకు చరమగీతం పలకాలంటూ బుధవారం హైదరాబాద్‌లో చేపట్టిన సంఘీభావ యాత్రకు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో వడ్డేపల్లి మండల రైతులు తరిలివెళ్లారు. నిజాం కాలేజీ నుంచి సక్లెస్ రోడ్డు వరకు చేపట్టిన నిరసన ర్యాలీలో వారు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పారదర్శకంగా నిర్వహించాలి

- వనపర్తి కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి, ఫిబ్రవరి 28 : మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఉప ఎన్నికను పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన స్థానిక సంస్థల ఉప ఎన్నిక నిర్వహణ, ఓటర్ల జాబితాపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఉప ఎన్నిక నిర్వహించేందుకు ఫిబ్రవరి 26న ఎన్నికల ప్రవర్తన నియ మావళి అమల్లోకి వచ్చిందని తెలిపారు. మార్చి 4న నోటి ఫికేషన్ విడుదల అవుతుందని, 11 వతేదీ వరకు నామినేష న్లు వేయవచ్చునన్నారు. మార్చి 28 న ఎన్నికలు నిర్వహించ డం, ఏప్రిల్ 2 వతేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. సమావేశంలో ఆర్డీవో పద్మావతి, రాజకీయ పార్టీల ప్రతి నిధులు సయ్యద్ జమీల్, ఎంఏ రహీం, దాసోజు ప్రవీణ్, మండ్లరాజు, బాలరాజు, వేణాచారి పాల్గొన్నారు.

వైభవంగా తిక్కవీరేశ్వరస్వామికి చట్టసేవ

అయిజ, ఫిబ్రవరి 28 : పట్టణంలో వెలసిన తిక్కవీరేశ్వ రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామికి చట్టసేవ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారు మొండి సట్టంపై ఆశీనులై భక్తులను కటాక్షించారు. అనంతరం భాజాభజంత్రీల మధ్య ఆంజనేయస్వామి ఆలయం వరకు నందికోల సేవ నిర్వహించారు. ఈ సంద ర్భంగా పట్టణంలో భక్తుల శివ నామస్మరణతో మార్మోగింది. ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజల అనంతరం తిరిగి ఆలయం వరకు తీసుకొచ్చారు. బుధవారం రాత్రి ప్రభో త్సవం నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తు న్నారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీయులు పాగుంట లక్ష్మీరెడ్డి, అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు, భక్తు లు పాల్గొన్నారు.

నేడు రథోత్సవం

గురువారం అర్ధరాత్రి స్వామివారి మహా రథోత్సవం నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. రథో

స్వామివారిని ఊగేరేగిస్తున్న భక్తులు

త్సవం సందర్భంగా పలకలు, కోలాటాల ప్రదర్శన, బీరప్ప డోళ్ల ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. రథోత్సవాన్ని తిలకించేందుకు జిల్లా నలుమూ లల నుంచి భక్తులు తరలిరానున్నారు. ఎస్సై విజయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం

- సీవీరామన్ చిత్రపటానికి నివాళులు
- ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

వనపర్తిలో ప్రదర్శనను తిలకిస్తున్న అధికారులు

అయిజలో సీవీ రామన్ చిత్రపటానికి నివాళి

గద్వాలటౌన్/ వనపర్తి టౌన్/ మల్దకల్/ధరూరు/వడ్డేప ల్లి/అయిజ/ఉండవెల్లి/ మానవపాడు/కొత్తకోట/చిన్నం బావి, పీపనగండ్ల/పెబ్బేరు, ఫిబ్రవరి 28 : జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లా కేంద్రం, వివిధ మండల కేంద్రాలు, మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ కళాశా లలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినో త్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలలు, పాఠశాలల్లో సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు సైన్స్ ప్రద ర్శన నిర్వహించారు. వివిధ ప్రయోగాలను ప్రయోగాత్మ కంగా విద్యార్థులు చేసి చూపుతూ వివరించారు. విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా రాణించాలని వనపర్తి డీఈవో గోవింద రాజులు, డీఎఫ్‌వో నవీన్‌రెడ్డి, అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్ అన్నారు. ధరూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థు లు తయారు చేసిన ప్రయోగాలు ఆకటుకున్నాయి. పెబ్బేరు మండలం బున్యాదిపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. వడ్డేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం హెచ్ఎం నిర్మలాజ్యోతి ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ఆక ట్టుకున్నాయి. అదే విధంగా విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని జరుపుకొన్నారు. అయిజ మండలంలోని ఉత్త నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పట్టణంలోని అక్షర, గీతాంజలి ఉన్నత పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులు, విద్యార్థులు శాస్త్రవేత్త సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఉండవెల్లి మండలంలోని తక్కశిల, ఉండవెల్లి, బొంకూర్, పుల్లూరు, కలుగోట్ల గ్రామాల్లోని పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. అలాగే వ్యాస రచన, ఉపన్యాస, క్విజ్ పోటీలను నిర్వహించివిజేతలకు బహుతులు అందజేశారు. మానవపాడు మండలంలోని జల్లాపురం ఉన్నత పాఠశాల, మానవపాడులోని కస్తూర్బా పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జల్లాపురం పాఠ శాలలో విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనను ఇటిక్యాల ఎంఈవో రాజు, బోరవెల్లి, జల్లా పురం యూపీఎస్ విద్యార్థులు తిలకించారు. అనంతరం విద్యార్థులకు సైన్స్‌పై క్విజ్ పోటీలు నిర్వహించారు.

వడ్డేపల్లిలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ధరూరులో విద్యార్థుల ప్రదర్శనలు

అయిజ ఎంపీపీని సన్మానించిన ఎమ్మెల్యే బండ్ల

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 28 : అయిజ ఎంపీపీగా ఎన్నికైన ఉప్పల ప్రహ్లాద్‌రెడ్డిని బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మె ల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సన్మానించారు. పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువాకప్పి శుభాకాంక్షలు తెలి పారు. కార్యక్రమంలో అలంపూర్ బీఆర్ఎస్ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలి

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

కొత్తకోట, ఫిబ్రవరి28 : పదో తరగతి విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉత్తీర్ణత సాధించాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలో ఆనంద్ కన్వెషన్ హాల్‌లో బుధవారం ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి సౌజన్యంతో కొత్తకోట, మదనా పురం మండలాలకు చెందిన పదో తరగతి విద్యార్థు లకు ఇంఫాక్ట్ సంస్థకు చెందిన ఇంటర్నేషనల్ మోటివే టర్ గంప నాగేశ్వరరావు నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కార్యక్ మంలో ప్రశాంత్, మాజీ జెడ్పీటీసీ డాక్టర్ పీజేబాబు, కృష్ణారెడ్డి, మేస్త్రీ శ్రీనివాసులు, ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి, అమర్‌రెడ్డి, బీచుపల్లి, శేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తకు నివాళి

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 28 : జిల్లా కేంద్రం రాయిచూర్ రోడ్డు మార్గంలో మంగళవారం అర్ధరాత్రి జిల్లా కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సమీద్ రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బుధవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహ న్‌రెడ్డి బాధితుడి ఇంటికి వెళ్లి మృతిదేహానికి నివాళుల ర్పించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ విజయ్ కుమార్, నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, శ్రీమన్నారాయణ, నాగులు యాదవ్, రిజ్వాన్ ఉన్నారు.

నేడు కంటి వైద్య శిబిరం

మల్దకల్, ఫిబ్రవరి 28 : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఈవో మహమూబ్ బీ బుధవారం ప్రకటనలో తెలిపారు. వెంకటేశ్వర కంటి వైద్యశాల (ఎమ్మిగనూర్) ఆధ్వ ర్యంలో డాక్టర్ నాగ వంశీకృష్ణ పర్యవేక్షణలో కంటి వైద్య పరీక్షలు ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మానవ సేవే మాధవ సేవ

ధరూరు, ఫిబ్రవరి 28 : మానవ సేవే మాధవసే వని మహనీయులు చెప్పిన సూక్తిని ప్రతిఒక్కరూ పాటించి, ఎంతో కొంత ఇతరులకు సాయం చేయా లని హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాప కుడు రత్నసింహారెడ్డి అన్నారు. బుధవారం మండలం లోని అల్వాల్‌పాడు గ్రామంలో చారిటి తరపున ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్ మంలో నేత్రాలయ కంటి దవాఖాన డాక్టర్లు దివ్య, అంజలి పాల్గొని ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, మందులు, కళ్లజోళ్ళు ఉచితంగా అందజేశారు.

మద్యం దుకాణంలో చోరీ

ఉండవెల్లి, ఫిబ్రవరి 28 : మండలంలోని పుల్లూ రు టోల్‌గేట్ దగ్గర ఉన్న మద్యం దుకాణంలో చోరీ జరిగింది. పోలీసుల కథనం మేరకు బుధవారం తెల్ల వారుజామున గుర్తుతెలియని దుండగులు టోగేట్ సమీపంలోని శ్రీబాలాజీ మద్యం దుకాణం వెనుక వైపు ఉన్న సిమెంట్ కంచె, దుకాణం రేకులు, ఇనుప గ్రీల్స్‌ను కట్టర్‌తో కట్ చేసి దుకాణంలోని సీసీ కెమె రాను తొలగించి 100పేపర్ ఒక్క కాటన్, మూడు బీ రు కాటన్లు, 60కాటన్ల ఎంసీ, మెన్షన్ హౌస్ మద్యం బాటిళ్లు, కొంత నగదును అపహరించారు. బుధవా రం ఉదయం దుకాణానికి తెరిచిన యజమానులు చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ రవిబాబు, క్లూస్ టీమ్ సభ్యులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పోలీసు జాగిలం ఘ టన స్థలం నుంచి కర్నూలు వైపు వెళ్లి అగిపోయింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

యువకుడిపై కేసు నమోదు

కొత్తకోట, ఫిబ్రవరి 28 : కొత్తకోట పట్టణానికి చెం దిన 17 ఏండ్ల మైనర్‌ను మాయమాటలు చెప్పి కిశోర్ అనే యువకుడు ఈ నెల 17వ తేదీన హైదరాబాద్‌కు తీసుకెళ్లాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ద